01ATP09F_01ATP09F.qxd 09-08-2023 PM 11:52 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 10 ఆగస్టు 2023 | పేజీలు : 04

పార్టీ ఏదైనా గెలిచేది నేనే

-ఇనయతుల్లా రీ ఎంట్రీతో నాయకులకు హడల్..!

ఇనయతుల్లాతో ముస్లిం మతపెద్దల సమావేశం దృశ్యం

హిందూపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఎంహెచ్ ఇనయతుల్లా..ఆ పేరు హిందూపురం రాజకీయ వర్గాలను హడలెత్తిస్తోంది. సుమారు 8 ఏళ్ల క్రితం రాజకీయాలకు దూరమైన ఆయన తాజాగా రీ ఎంట్రీ ఇచ్చారు. ముస్లిం మైనార్టీల పూర్తి మద్దతు తనకు వుందని నిర్ణయించుకున్నాకే రంగంలోకి దిగినట్లు తెలిసింది. దీంతో అన్ని రాజకీయ పక్షాలకు అయన బస్తీమే సవాల్ విసిరారు. ఇనయతుల్లా అనూహ్యరీతిలో క్రియాశీలకంగా మారడంతో ఉలిక్కిపడిన ప్రధాన రాజకీయ పార్టీలు ఆయన పోటీ చేస్తే తమకు లాభం ఎంత..నష్టం ఎంత అనే లెక్కల్లో తర్జనబర్జన పడుతున్నారు. వైసిపి ఎంఎల్సి ఇక్బాల్ హిందూపురం వైసిసి ఇన్‌చార్జ్ పదవి నుండి తొలగింపు అనంత పరిణామాల్లో ఇక్కడి నుండి నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మైనార్టీలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారన్న చర్చలు సాగుతుండగా ఇనయతుల్లా రీ ఎంట్రీతో అన్ని రాజకీయ పక్షాల్లో కలకలం రేపుతోంది. వైసిపి ప్రారంభించిన తొలినాలల్లో ఆనాడు రాజకీయాల్లోకి వచ్చి పార్టీ ఇన్‌చార్జ్ పదవికి నియమితులయ్యారు. ఎంహెచ్ ఇనయతుల్లా చారిటబుల్ ట్రస్ట్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ పేర్లతో పెద్దఎత్తున సామూహిక వివాహాలు, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందచేసి అన్ని సామాజిక వర్గాల్లో గుర్తింపు పొందారు. ఇదే ఆనాడు వైసిపిలో కీలకపదవిని తెచ్చిపెట్టింది. కుట్ర, కుతంత్రాలకు నిలయమైన రాజకీయాలు ఆయనకు కొత్త కావడంతో వాటికి బలయ్యారు. 2014 ఎన్నికల్లో వైసిపి ఎమె ల్యే టికెట్ ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగారు. రాష్ట్ర విభజనకు కారణమైన కాంగ్రెస్‌కు ఏపిలో అభ్యర్థులు కరువై డిపాజిట్లు దక్కని పరిస్థితుల్లో తన సొంత బలంతో దాదాపు 9 వేల ఓట్లు సాధించారు. ఏపిలో కాంగ్రెస్ అడ్రస్సు గల్లంతు కావడంతో ఆ తరువాత ఆయన రాజకీయాలకు దూరంగా వుండిపోయారు. తాజా రాజకీయాల నేపథ్యంలో ఎంహెచ్ ఇనయతుల్లా తాను ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించడం చర్చనీయాంశమైంది. ముస్లింలతో పాటు అన్ని సామాజిక వర్గాల వారు తనను పోటీ చేయాలని ప్రతిరోజు కోరుతున్నారని చెప్పారు. ఏ పార్టీ టికెట్ ఇచ్చినా తాను ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచి తీరుతానని ధీమా వ్యక్తం చేశారు. త్వరలో భారీ బహిరంగసభ నిర్వహిస్తానని వెల్లడించారు. ఇదిలా వుండగా ఇప్పటికే టిడిపి నుండి బాలకృష్ణ, వైసిపి నుండి దీపికావేణుకు ఎమ్మెల్యే టికెట్లు ఖరారు కాగా ఆయా పార్టీలు అధికారికంగా వెల్లడించాల్సి వుంది. ఇక మిగిలింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే కాకండా ఆ పార్టీ నుండే మరోమారు పోటీ చేసే అవకాశం లేకపోలేదు. అయితే టిడిపి, వైసిపిలు హిందూపురం ఎంపి టికెట్‌ను ఆఫర్ చేస్తే అందుకు సిద్ధంగా వున్నట్లు ఆయన వర్గీయులు పేర్కొనడం విశేషం.

రాష్ట్రంలో అరాచక పాలన

- ఫ్యాక్షనిస్టు ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- చంద్రబాబును ఏ-1 ముద్దాయిగా చేర్చడం దారుణం
- మంత్రి పెద్దిరెడ్డిది కుట్ర, నేర పూరితమైన చరిత్ర
- అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు
- నియోజకవర్గంలో అరాచకమైన అధికారి
- ఎన్నికలకు సమాయత్తం కండి
- అందరూ కలిసి యుద్ధానికి వెళ్దాం
- మీడియా సమావేశంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకటప్రసాద్

కదిరి, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రతిపక్షాలు ప్రశ్నిస్తూనే ఉంటాయి. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు బనాయిస్తూ ఇష్టాను సారంగా పరిపాలన సాగిస్తున్న ఫ్యాక్షనిస్టు ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గడిచిన నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని విచిత్రమైన పరిస్థితి ఏమిటంటే వైసీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు టీడీపీ పార్టీని నిర్వీర్యం చేయాలన్న ఉద్దేశ్యంతో కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శలు గుప్పించారు. బాధ్యతగల ప్రతిపక్షాలు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూనే ఉంటాయి. కానీ ఫ్యాక్షనిస్తు ముఖ్యమంత్రి రాష్ట్ర, ఇన్‌చార్జ్ మంత్రి వారి ప్రవర్తన పరిణామాలు ఏ రకంగా ఉంటాయో పుంగనూరులో మొదలై చిత్తూరు జిల్లా వ్యాప్తంగా వ్యాపించిందని విమర్శించారు. పుంగనూరు ఘటనలో చంద్రబాబుపై రాళ్ల దాడి చేయడం సిగ్గుచేటన్నారు. పెద్దిరెడ్డి మంత్రి అయిన తర్వాత గత మూడు సంవత్సరాల క్రితం తంబాల పల్లి నియోజకవర్గానికి పరిశీలకునిగా పోవాలనుకుంటే స్థానికంగా ఉన్న సిఐ ఫోన్ చేసి రావద్దని బెదిరించారని తెలిపారు. ప్రతిపక్ష నాయకుడు ప్రజా క్షేత్రంలోకి వెళ్లి వాస్తవాలు తెలిపితే ఆయనను ఏదో రకంగా ఇబ్బ ంది పెట్టాలన్న ఉద్దేశ్యంతో అల్లర్లు సృష్టించి సబ్జెక్టును పక్కదారి పట్టే విధంగా పెద్దిరెడ్డి కుట్ర, నేరపూరితమైన చర్యను ప్రజలు గ్రహించాలన్నారు. పుంగనూరులో చంద్రబాబు పర్యటన అనంతరం అంగల్, పుంగనూరులో రాళ్ల దాడికి పాల్పడటం అత్యంత నేర పూరితమైన చర్యగా భావిస్తున్నామన్నారు. అధికారులను అడ్డం పెట్టుకుని విధ్వం సకరమైన చర్యలకు పాల్పడటం ఏమిటని ప్రశ్నించారు. ఇన్‌చార్జ్ మంత్రి ఆలోచన విధానం తాను చేసినదే కరెక్టని కదిరికి ఆయన వచ్చినప్పుడు స్థానిక ఎమ్మెల్యేను ఉద్దేశించి చంద్రబాబు పర్యటనను ఎందుకు అడ్డుకోలేదో తెలిపారని, ఈ మేరకు సమాచారం మా వద్ద ఉందని డిస్టబ్ చేయాలన్న ఆలోచనతో వీరి నెగిటివ్ పాలిటిక్స్ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు. చంద్రబాబును ఏ-1 ముద్దాయిగా చేర్చడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ దృష్టికి తెలియజేస్తున్నాం.. నియోజకవర్గంలో అరాచకమైన అధికారి రాజ్యం ఏలాలన్న ప్రయత్నం చేస్తున్నాడు. రాజ్యం ఏలలేడు, ప్రయత్నం చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఈ అధికారి పెద్దిరెడ్డి వత్తాసుతో వారి ఇలాకాలో ఎన్నికల కోసం బదిలీ చేయించుకోబడింది. వారి మెప్పుకోసం కదిరిలో అతనిపై ఉన్న కేసులు మాఫీ చేసుకునేందుకు కానిస్టేబుల్‌పై దాడి చేశారన్న నెపం నెట్టి అక్రమ కేసులు బనాయించారని ఇది ఎంత వరకు సమంజసమో తెలపాలని డిమాండ్ చేశారు. ఈ అధికారితోపాటు వైసీపీ మండల స్థాయి నాయకుడు, సీనియర్ అడ్వకేట్ వీరందరూ కలిసి రహస్య వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ అక్రమ దందాలు, అక్రమ గసగసాలు, గంజాయి వ్యాపారం, ఫాం హౌస్‌లో జరిగే రాసలీలలు, రహస్య పెట్టుబడులు అన్ని తెలుసు అని వారు కూడా మా గురించి మాట్లాడటం విడ్డూరం అన్నారు. మాతో మాట్లాడే నైతిక హక్కు వారికి లేదన్నారు. ఈ అధికారికి హెచ్చరిస్తున్నాం.. భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి వస్తే మారుమూలలో దాచుకన్నా ఈడ్చుకు వచ్చి సరైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. టీడీపీ అధికారంలోకి రాకపోతే అన్నింటికీ సిద్ధంగా ఉంటామని, చావు కంటే గొప్పదేం కాదు.. పోరాడేది అలవాటు చేసుకున్నామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, సోషల్ మీడియా వారికి తెలుపుతున్నా వ్యక్తిగతంగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయవద్దండి. వారు రెచ్చగొట్టినా రెచ్చి పోవద్దండని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎన్నికలకు సన్నద్ధం కండి. ఎవరైతే మాట్లాడారో వారందరికీ సమాధానం చెప్పే సందర్భం వస్తుందన్నారు. అందరం కలిసి కట్టుగా యుద్ధానికి వెళ్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేంద్ర, డైమండ్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా ప్రారంభం

- ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోండి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

మెగా చెక్కును అందచేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 9 ప్రభాతవార్త

తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయం నుండి బుధవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీతోఫా కింద ఏప్రిల్, జూన్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా పలువురు తల్లుల ఖాతాల్లోకి జమ చేసే కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌ని విసి హాల్ నుండి ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, నగరపాలక సంస్థ మేయర్ వసీం, ఎడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఆర్డిసి రీజనల్ డైరెక్టర్ మంజుల, నగరపాలక సంస్థ డిప్యూటి మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా పథకంలో ఏప్రిల్, జూన్ - 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన 836 మందికి 6.49 కోట్ల రూపాయల లబ్ది పొందారన్నారు. ఇందులో ఎస్సి కేటగిరి కింద 183 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున 1.83 కోట్లు, ఎస్సి కేటగిరి కింద ఇంటర్‌క్యాస్ట్ వివాహం చేసుకున్న ఇద్దరు లబ్దిదారులకు 2.40 లక్షలు, ఎస్టి కేటగిరి కింద 54 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున 54 లక్షల రూపాయలు, ఎస్టి కేటగిరి కింద ఇంటర్ క్యాస్ట్ వివాహం చేసుకున్న ఒక లబ్దిదారునికి 1.20 లక్షల రూపాయల లబ్ది కలగడం జరిగిందన్నారు. బిసి కేటగిరి కింద 385 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున 1.92 కోట్లు, బిసి కేటగిరి కింద ఇంటర్ క్యాస్ట్ వివాహం చేసుకున్న 7 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 75 వేల రూపాయల చొప్పున 5.25 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. వికలాంగుల కేటగిరి కింద 14 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష 50 వేల రూపాయల చొప్పున 21 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. ముస్లిం మైనార్టీ కేటగిరి కింద 189 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున 1.89 కోట్ల లబ్ది కలిగిందన్నారు. క్రిస్టియన్ మైనార్టీ కేటగిరి కింద ఒక లబ్దిదారునికి 75 వేల రూపాయల లబ్ది కలిగిందన్నారు. అనంతరం 6.49 కోట్ల రూపాయల మెగా చెక్కును లబ్దిదారులకు జిల్లా కలెక్టర్, తదితరులు అందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి కుష్బూకొఠారి, మైనార్టీ సంక్షేమశాఖ జిల్లా అధికారి మహమ్మద్‌రఫీ, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే తలరాతలు మారుతాయి

- ఆదివాసిల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తున్న ప్రభుత్వం - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

జ్యోతి ప్రజ్వలన చేసిన కార్యక్రమాలను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్

శ్రీసత్యసాయిజిల్లా, ఆగస్టు 09, ప్రభాతవార్త ప్రతినిధి:

చదువుతోనే తలరాతలు మారుతాయని, ఆదివాసిలు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై బాగా చదవాలని, ఎంతబాగా చదివితే భవిష్యత్తు అంతబాగా మారుతుందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన విసి హాలు నందు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్‌టి కమీషన్ మెంబర్ వడిత్యాశంకర్ నాయక్, డిఆర్‌ఓ కొండయ్య, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, డిసిహెచ్‌ఓ తిప్పేనాయక్, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, జడ్పిటిసి మెంబర్ రాధాబాయి, ఇన్‌చార్జ్ జిల్లా మలేరియా అధికారి కుళ్ళాయప్పనాయక్, డివిజినల్ఎస్సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు రాంప్రసాద్, శంకర్ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చదువుకున్నప్పుడు పది మందికి సాయం చేయగలిగే అవకాశం ఏర్పడుతుందన్నారు. చదువు కేవలం సంపాదనకే కాదని, తరాలను ముందుకు నడిపిస్తుందని, గిరిజను హక్కు సాధనకుకృషి చేయాలన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్య భారత దేశంలో ఇంకా చాలా చోట్ల విద్యా, వైద్యానికి గిరిజనులు నోచుకోవడం లేదని, అవన్నీ చేరువ చేయాలనే ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు, అంగన్‌వాడీలు, సచివాలయాలతోపాటు అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చేపడుతున్నారన్నారు. స్పందనలో సమస్యలు పరిష్కారం కాకుంటే నేరుగా తనను కలవవచ్చని, తాండాలలో నెలకొంటున్న సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. త్వరలోనే జిల్లాలోని అన్ని శాఖలతో గిరిజనుల సంక్షేమం కోసం ఏఏ పథకాలు అమలు చేస్తున్నారు? వాటి పురోగతిపై చర్చించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15వ తేది స్వతంత్ర దినోత్సవం రోజున పరేడ్ మైదానంలో గిరిజనుల సాంప్రదాయాలకు సంబంధించి గొప్ప కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ పథకాలపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో ఎస్‌టి కులాలు, యానాదులు ఎంత మంది ఉంటారో గుర్తించడానికి త్వరలో ఎస్‌టి కమీషన్ నుండి ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించడం జరుగుతుందని, అర్హులందరికీ భూ పంపిణీ చేయడానికి కసరత్తు చేస్తున్నామని, త్వరలో గిరిజన భవన్ నిర్మాణానికి స్థల సేకరణ చేస్తామన్నారు. గిరిజనులకు వివిధ కార్పోరేషన్‌లలో రుణాలు మంజూరు చేయడానికి లీడ్ బ్యాంక్ ప్రతినిధుల ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ముదిగుబ్బ పరిసర తాండాలలో తనే స్వయంగా పర్యటించి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడతానన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్‌టి కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్, కృష్ణనాయక్, ఆనంద్ నాయక్, కలనాయక్, అజయ్‌నాయక్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగప్రసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వందశాతం స్వచ్ఛమైన ఓటర్ల జాబితా

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త

ఎటువంటి లోపాలు లేకుండా వంద శాతం స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారుచేయడమే లక్ష్యంగా ఎన్నికల కమీషన్ పని చేస్తోందని, అందు కోసం ఓటర్ల జాబితా సవరణ-2024 తయారీకి బిఎల్ఓలకు పలు మార్లు శిక్షణ ఇచ్చినట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు కలెక్టర్ అరుణ్‌బాబు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్‌తో కలసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల సవరణ-2024పై ఈఆర్ఓలు, ఎఇఆర్ఓలు, ఎలక్షన్ డిటిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీల సమావేశంలో మీరు కోరే అంశాలపై రికార్డు చేసి పరిశీలించి వివరించడం జరుగుతుందన్నారు. బిఎల్ఎలు, బిఎల్ఓల సమన్వయంతో ఇంటింటి సర్వే పారదర్శకంగా జరిగేలా సహకరాచించాలని కోరారు. ఇప్పటి వరకు 55శాతం గృహాల సర్వే పూర్తి చేశామని, ఈ నెల 21లోపు మిగిలినవి కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఎల్ఓలతో పాటు సర్వేలో పాల్గొంటే అపోహలు తొలిగిపోతాయని, రాజకీయ పార్టీ ఏజెంట్లు ఒకే సారి 10 కంటే ఎక్కువ ఫారంలు, ఓటర్లుగా చేర్చడానికి వీలు లేదన్నారు. ప్రక్రియ మొత్తానికి 30 ఫారాల కంటే ఎక్కువ ఇవ్వడానికి వీలు లేదన్నారు. జిల్లాలో మరణించిన వారి ఓటర్ల లిస్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారి మరణధృవీకరణ పత్రాలు లేదా పంచనామాలు ఆధారంగా చేసుకొని అన్ని రికార్డులు సమకూర్చుకొని ఓట్లను తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఎన్నికల అధికారి చిన్నయ్య, ధర్మవరం నియోజకవర్గ ఎన్నికల అధికారి తిప్పనాయక్, కదిరి రాఘవేంద్ర, హిందూపురం పుట్టపర్తి నియోజకవర్గాల ఎన్నికల అధికారి భాగ్యరేఖ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, పుట్టపర్తి తహశీల్దార్ నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల నాయకత్వానికి 'ఉప'ద్రవం

- ప్రతిష్టగా మారిన పంచాయతీ ఉప ఎన్నికలు - సాధారణ ఎన్నికల ముంగిట బలపరీక్ష

తమ మద్దతుదారునితో నామినేషన్ వేయిస్తున్న వైకాపా నాయకులు, వార్డు సభ్యుని నామినేషన్‌కు మద్దతుగా తరలివచ్చిన తెదేపా నాయకులు

తాడిపత్రి,ఆగస్టు9,ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అనుకోకుండా వచ్చిన పడిన పంచాయతీ,వార్డు సభ్యుల ఉప ఎన్నికలు ఆయా పార్టీ ల మండల నాయకత్వానికి ఉపద్రవంలా పరిణమించాయి. తమ బలాబలాలు నిరూపించుకోవడానికి ఈ ఉప ఎన్నికలు ఎక్కడ ప్రామాణికం అవుతాయోనని స్థానిక నాయకులు ఆందోళన చెందుతున్నారు. నియోజకవర్గ పెద్దలు మండల స్థాయిలో తమ బలాన్ని..బలగాన్ని అంచనా వేయడానికి ఈ స్థానిక ఉప ఎన్నికలనే కొలమానంగా తీసుకుంటే తమ పరిస్థితి ఏమిటనే చర్చను తమ అనుచరుల వద్ద లేవనెత్తుతున్నట్లు తెలుస్తోంది. ఇరు పార్టీలకు చెందిన నియోజకవర్గ స్థాయి పెద్దలు కూడా ఈ పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాల్లో ఎవరి ప్రమేయం మెరుగ్గా పనిచేస్తుందో చూసి వారికే సాధారణ ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వచ్చనే ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి.

ప్రాధాన్యత లేకపోయినా నాయత్వానికి పరీక్షే

ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ, వార్డుల ఉప ఎన్నికలకు పెద్దగా ప్రాధాన్యత లేకపోయినా ఆయా మండలాల్లోని మండల నాయకులకు ఇవి రాజకీయపరీక్షకేనని వాదనలు వినిపిస్తున్నాయి. సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ పరిమిత సంఖ్యలో ఉప ఎన్నికలు జరుగుతుండటంతో వాటిపై మండల స్థాయి నాయకులు ఏ మేరకు ప్రభావం చూపుతారో చూద్దామని అటు నియోజకవర్గ నాయకత్వం, ఇటు గ్రామ స్థాయి నాయకత్వం, కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు. సాధారణ ఎన్నికల తర్వాత గ్రామ స్థాయి నాయకులను, కార్యకర్తలను గాలికొదిలేయడం సాధారణమే అయినా సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తమ ప్రమేయం లేకుండా మండల నాయకులు ఈ ఉప ఎన్నికల్లో ఎలా రాణిస్తారో చూడాలని కార్యకర్తలు వేచి చూస్తున్నారు. నియోజకవర్గ నాయకుల వద్ద తమ ప్రాభవం నిలుపుకోవడానికి గ్రామ స్థాయి నాయకులను, కార్యకర్తలను బలిచేస్తున్న మండల నాయకులు, మండల నాయకుల మాయమాటలను నమ్మి కార్యకర్తలను దూరం పెడుతున్న నియోజకవర్గ నాయకులకు ఈ ఉప ఎన్నికలు కనువిప్పు కలిగించాలని ఆయా పార్టీల గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పంచాయతీ, ప్రాదేశిక ఎన్నికలను ఏకపక్షం చేసుకున్న అధికార పార్టీ ప్రస్తుతం ఈ ప్రాధాన్యత లేని ఉప ఎన్నికల్లో గట్టిపోటీనే ఎదుర్కొంటుండటం గమనార్హం. అధికార పార్టీకి తమ సత్తా ఏంటో నిరూపించాలని తహతహలాడుతున్న ప్రతిపక్ష పార్టీలో అంతర్గత విభేదాలు ఓ బలహీనతగా మారింది. ఏ మండల నాయకుడి ప్రాభవం ఎంతనే విషయాన్ని ఈ ఉప ఎన్నికలు నిరూపించనున్నాయనే చర్చ సాగుతోంది.

నియోజకవర్గంలో ఒక సర్పంచి, ఏడు వార్డులకు ఉప ఎన్నికలు..!

తాడిపత్రి నియోజకవర్గంలోని పెద్దపప్పూరు మండలం దేవునుప్పలపాడు పంచాయతీ సర్పంచి స్థానంతో పాటు చిన్నయక్కలూరు 8వ వార్డుకు ఉప ఎన్నికలు జరగనున్నాయి.అలాగే యాడికి మండలంలోని యాడికి పంచాయతీకి చెందిన 19వ వార్డు, రాయలచెరువుకు చెందిన 12వ వార్డు, నగరూరు పంచాయతీకి చెందిన 1వ వార్డు, పి.వెంగన్నపల్లికి చెందిన 5వ వార్డులకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. తాడిపత్రి మండలంలోని దిగువపల్లి పంచాయతీకి చెందిన 9వ వార్డు, పెద్దవడుగూరు మండలంలోని గుత్తి వెంకటాంపల్లికి చెందిన 4వ వార్డుకు ఈ ఉపఎన్నికల పోలింగ్ ఈ నెల 19న జరగనుంది. ఈ నెల 14న బరిలో నిలిచే అభ్యర్థుల తుది వివరాలు తెలియనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

ఓటరు వెరిఫికేషన్ అంటే తమాషాగా ఉందా..?

- వైసీపీ నాయకుల చేతుల్లో లాగిన్, పాస్‌వర్డ్..! - ఆరు మండలాలకు తహశీల్దారే లేరు.. 21లోగా వెరిఫికేషన్ ఎలా చేస్తారు - మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అన్నా.. ఓటరు జాబితా వెరిఫికేషన్ అన్నా.. తమాషాగా ఉందా అంటూ కొందరు అధికారులు, వైసీపీ నాయకులపై మాజీ మ ంత్రి పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గత కొన్ని రోజులుగా రాప్తాడు నియోజకవర్గంలో ఓటరు వెరిఫికేషన్‌లో జరుగుత్ను అక్రమాలపై ఆమె నిప్పులు చెరిగారు. కొందరు బిఎల్ఓలతో సునీత తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఈ సారి ప్రకాష్‌రెడ్డి గెలవలేనని ఇష్టారాజ్యంగా దొంగ ఓ ట్లు ఎక్కించడం, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేలా అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఇందుకు కొందరు అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ ఆధార్‌కార్డు సృష్టించిన కేసులో ముద్దాయిగా ఉన్న ఇంతియాజ్ అనే తాత్కాలిక కంప్యూటర్ ఆపరేటర్‌ను రాప్తాడు తహశీల్దారు కార్యాలయంలో అనధికారికంగా నియమించుకుని ఓటరు జాబితా సవరణ పనులు చేపట్టారని అన్నారు. దీనిపై మేము కలెక్టర్‌కు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఎమ్మెల్యే సోదరుడు రాజారెడ్డి ఎన్నికల ప్రక్రియ జరుగుచున్న ఆఫీస్‌లోకి వచ్చి సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని, ఎలక్షన్ ఆఫీసులోకి రాజారెడ్డికి రావాల్సిన అవసరం ఏముందన్నారు. మరోవైపు కొన్ని చోట్ల ఓటర్ వెరిఫికేషన్‌కోసం తమ పార్టీ బిఎల్ఏలు బిఎల్ఓలను ఆహ్వానిస్తున్నా.. వారు రావడం లేదని, మరి అలాంటప్పుడు ఓటర్ వెరిఫికేషన్‌ను ఎలా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. దీనిపై రెండు జిల్లాల కలెక్టర్లు స్పందించి, పక్కాగా ఓటర్ వెరిఫికేషన్ జరిగేలా చూడాలని కోరారు. అలా చేయని పక్షంలో ఈ విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు.

చలివెందులలో బరిలో బాబాయ్, అబ్బాయి - నేడు నామినేషన్ల దాఖలు

రవీంద్రారెడ్డి

ఉపేంద్రరెడ్డి

కార్యకర్తల సదస్సులో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జ్ దీపిక

ఎమ్మెల్యే నివాసంలో సమావేశమైన టిడిపి నాయకులు

హిందూపురం,
ఆగస్టు 9 ప్రభాతవార్త

హిందూపురం మండలం చలివెందుల పంచాయతీ సర్పంచు స్థానానికి ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికల్లో పంచాయతీ ప్రధాన రాజకీయ పార్టీల మద్దతుదారులు గా బాబాయ్, అబ్బాయిలు రంగం లోకి దిగారు. చలివెందుల టిడిపి సీని యర్ నేత రవీంద్రా రెడ్డికి ప్రత్యర్థిగా అదే గ్రామానికి చెందిన సీని యర్ నేత లక్ష్మినారాయణ రెడ్డి కుమారుడైన పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఉపేం ద్రరెడ్డి బరిలోకి దిగారు. గత ఏడాది జూన్ 22న ఉపేంద్రరెడ్డి మాతృ మూర్తి అప్ప టి సర్పంచు సౌభాగ్యమ్మ గుండెపోటుతో మృతి చెందడంతో ఉప ఎన్నిక అనివా ర్యమై ంది. ఆనాడు జరిగిన సర్పంచు ఎన్నికల్లో టిడిపి మద్దతు దారుడైన శివశంకర్‌రెడ్డిపై వైసిపి అభ్య ర్థిగా పోటీ చేసిన సౌభాగ్యమ్మ 711 ఓట్ల భారీ తేడాతో గెలుపొందింది. రాష్ట్రంలో మారిన రాజకీయ వాతావరణ పరిస్థితుల క్రమం లో పార్టీ గుర్తుల రహితంగా ఎన్నికలు జరగనుండగా గెలుపుపై ఇరుపార్టీల్లో ధీమా వ్యక్తమవు తోంది. గురువారం వీరిద్దరు నామినే షన్లు దాఖలు చేయనున్నట్లు ఆయా వ ర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా సౌభాగ్యమ్మ మృతితో ఉప ఎన్నిక జరు గుతున్నందున ఏకగ్రీవంగా ఆమె కుటుంబసభ్యుల్లో ఎవరో ఒకరిని సర్పంచు ఎన్నుకుం టారని ప్రచారం తొలుత జరిగినప్పటికి టిడిపి మాత్రం ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించు కు ని అభ్యర్థిని బరిలోకి దించింది. పోటీ పడుతున్న వీరిద్దరు సమీప బంధు వులు కావడంతో రాజకీయంగా ఉత్కంఠ రేపుతోంది. కాగా స్థానిక ఎమ్మెల్యే నివాసంలో బుధవారం ఉదయం బాలకృష్ణ రాజకీయ కార్యదర్శి శ్రీనివా సరావు నేతృత్వంలో చలివెందుల పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు చిన్నారెడ్డి, చాంద్ బాష, మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి సమావేశమై చర్చిం చారు. మరోవైపు చలివెందుల గ్రామంలో వైసిపి కార కర్తల సమా వేశానికి ఆ పార్టీ నియోజ కవర్గం ఇన్‌చార్జ్ దీపిక, నాయ కులు వేణుండ్డి, బాబురెడ్డి, హ నుమంతరెడ్డి, తదితరులు హాజరయ్యారు. గెలుపు కంటే గతంలో వచ్చిన 711 ఓట్ల మెజార్టీ కన్నా అధికంగా ఓట్లు సాధిం చేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని దీపిక పిలుపునిచ్చారు.

నా భూమి - నా దేశం కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

- దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను మనందరం స్మరించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జెడ్‌పిచైర్‌పర్సన్, ఎమ్మెల్యే, తదితరులు

తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి - నా దేశం అనే నినాదంతో ఆగస్టు 9వతేదీ నుండి 14వతేదీ వరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్ర మాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పిలుపు నిచ్చారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుండి తెలుగుతల్లి విగ్రహం వరకు ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి - నా దేశం అనే నినాదంతో నిర్వహించిన హెరిటేజ్ వాక్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఐజి ఆర్.ఎన్ అమ్మిరెడ్డి, జిల్లా పరిషత్‌చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా ఎస్‌పి శ్రీనివాసరావు, అసిస్టెంట్ కలెక్టర్ కుషాల్‌జైన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అంత కుముందు ఆర్ట్స్ కళాశాల వద్ద పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం తెలుగుతల్లి విగ్రహానికి కలెక్టర్, ఎమ్మెల్యే, జెడ్‌పిచైర్‌పర్సన్, తదితరులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు తాగ్యం చేసిన మహనీయులను మనమందరం స్మరిం చుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఆగస్టు 15వతేదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 77వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్నామన్నారు. స్వాత ంత్ర్య ం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల త్యాగ ఫలం వల్ల మనం స్వాతంత్ర్యం అనుభవిస్తున్నామన్నారు. పంచాయ తీల్లో శిలా ఫలకాలను ఏర్పాటు చేసి పంచప్రాణ్ ప్రతిజ్ఞ చేసి, వసుధ వందనంలో భాగంగా మొక్కలు నాటుతూ వీరులందరినీ స్మరించుకుని ఆగస్టు 15వతేదీన జాతీయ జెండాను ఆవిష్క రించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వా మ్యం కావాలని, దేశభక్తికి ప్రతీకంగా ఎందరో మహానీయులు మన కోసం మన బావితరాల కోసం ప్రాణాలను త్యాగం చేశారని, వారందరినీ స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై వుందన్నారు. దేశాన్ని మరింత అభివృద్ధి పథ ంలో తీసుకెళుతూ రాబోయే తరాలకు మనం ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పిలుపుతో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలను జాతీయ సమైక్యత స్ఫూర్తితో ఎంతో ఘనంగా జరుపుకున్నామన్నారు. అనంతరం జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ హెరిటేజ్ వాక్ ర్యాలీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అహుడా చైర్మన్ మహాలక్ష్మీ శ్రీనివాస్, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్‌ండ్డి, డిఇఒ సాయిరాం, పంచాయతీరాజ్ ఎస్ఇ భాగ్యరాజ్, జిల్లా పరిషత్ సిఇఒ భాస్కర్‌రెడ్డి, డిపిఒ విజయకుమార్, ఎపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, పలువురు పుర ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవి దిగజారుడు రాజకీయాలు మానుకో

కేంద్రమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఏమి చేశావు? జగన్మోహన్‌రెడ్డిని పొగిడిన నీవు విమర్శించడం శోచనీయం - ఎమ్మెల్యే మాలగుండ్లశంకరనారాయణ

మాట్లాడుతున్నఎమ్మెల్యే శంకరనారాయణ

పెనుకొండ, ఆగస్టు 09 ప్రభాతవార్త

చిరంజీవి దిగజారుడు రాజకీయాలు మానుకో అని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ మండిపడ్డారు. బుధవారం పట్టణంలో 15,16 వార్డు ల్లో ఎమ్మెల్సీ మంగమ్మతో కలసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు తిరిగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందిస్తున్నారన్నారు. ప్రజల్లో ముఖ్యమంత్రికి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు ఓర్వడం లేదన్నారు. చంద్రబాబునాయుడు అరాచకం సృష్టిస్తున్నారని, అందుకు పుంగనూరు ఘటనే ఉదారహణ అన్నారు. ప్రజల్లో భయాందోళ నలను సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రజలు గమనిస్తున్నారని సరైన సమయంలో తగిన బుద్ధి చెబుతారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నాయని పవన్ కళ్యాన్‌ను రాజకీయ ఉన్నతపదవిలో చూసేందుకే చిరంజీవి వక్రవాఖ్యాలు చేస్తున్నారన్నారు. కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు చిరంజీవి రాష్ట్రాభివృద్ధికి ఏమి చేశారో? చెప్పాలన్నారు. కేవలం తమ్ముని రాజకీయ భవిష్యత్తు కోసం ఇలాంటి దగిజారుడు మాటాలు మాట్లా డడం పద్ధతి కాదని హితవు పలికారు. నీ వ్యక్తి గత విమర్శల వల్ల సినిరంగానికి అపాదించడం సబబు కాదన్నారు. పవన్‌కళ్యాన్, చంద్రబాబుకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వంపై బురద జల్లడం మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి పాలనపై పొగిడిన నీవు ఇప్పుడు ఇలా మాట్లాడడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి మరో సారి ముఖ్యమంత్రి పీఠం ఎక్కడం తథ్యం అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శివశంకరప్ప, జెడ్పిటీసీ గుట్టూరు శ్రీరాములు, వైస్ చైర్మన్ నందిరెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ బోయ నరసింహులు, లాయర్‌భాస్కర్‌రెడ్డి, నాయకులు రామ్మో హన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, వైశాలి జయప్ప, ముని మడుగు శ్రీనివాసులు, కౌన్సిలర్లు రఘునాథ్‌రెడ్డి,తయ్యూబ్, రామాంజినేయులు, బోయబాబు, శ్రీరాములు, కొండలరాయుడు, క్రిష్టప్ప,సద్దాం, శంకరరెడ్డి, రెవిన్యూ, నగరపం చాయతీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వం మీద సంపూర్ణ విశ్వాసంతో వైనాట్ 175

- శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నార్పల రూరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

మండలంలోని దిగుమర్రి గ్రామంలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, డాక్టర్ వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్‌ల నూతన భవనాలను బుధవారం ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రారంభించారు. అనంతరం దిగుమర్రి, నరసాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయం వ్యవస్థ ద్వారా పేద ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు తక్కువ ధరకే అందుతున్నాయన్నారు. ప్రజలు జగనన్న ప్రభుత్వం మీద సంపూర్ణ విశ్వాసంతో వైనాట్ 175 కొనియాడారు. దేశంలో అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూసేలా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న జగనన్నకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్‌యార్డుచైర్మన్ నార్పల సత్యనారా యణ రెడ్డి, మండల కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ లోక్‌నాథ్‌రెడ్డి, ఎంపిపి నాగేశ్వరరావు, డీలర్ల అసోసియేషన్ అధ్యక్షులు పల్లె భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచు బైపరెడ్డి, వీం నారపరెడ్డి, సాయినాథ్‌రెడ్డి, బుడ పరెడ్డి, నారాయణరెడ్డి, చగలిపల్లి వెంకటరెడ్డి, తదిత రులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు బనాయిస్తూ కార్యకర్తలను వేదింపు

- భయం నీడలో నాయకులు, కార్యకర్తలు బతుకుతున్నారు - రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా.. - బరి తెగించి పాలన సాగిస్తున్నందుకు సిగ్గుపడుతున్నాం..- మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో టిడిపి నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ వేదింపులకు గురి చేస్తున్నారని, భయం నీడలో కార్యకర్తలు, నాయకులు బతు కుతున్నారని, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. బుధవారం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బరితెగించి పాలన సాగిస్తున్నందుకు సిగ్గుపడుతున్నామని, మదనపల్లి, పుంగనూరు ఘటనలే ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా తన బాధ్యతగా ప్రజల పక్షాన పోరాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు నీటి పారుదల ప్రాజెక్టులు ఎక్కడ ఆగిపోయాయో అలాంటి ప్రాజెక్టులను పరిశీలించడానికి వెల్తుంటే, విధ్వంసకర సంఘటనలు జరిగాయ న్నారు. ఆయన అంగళ్లులో ఉండగానే పుంగనూరులో అల్లర్లు మొదలు పెట్టారన్నాను. మంత్రి పెద్దిరెడ్డి కనుసనల్లో జిల్లా యంత్రాంగం అంతా పని చేస్తోందని, జిల్లా ఎస్పీ నిశాంత్‌రెడ్డి విరుద్ధమైన ప్రకటనలు ఇస్తూ, ప్రతి పక్షాన్ని దోషిగా చేస్తున్నారని ఆరోపించారు. బాధ్యత గల ప్రతిపక్షంగా మేము పర్యటనలు చేస్తున్నప ఉపడు, భద్రత కల్పించాల్సిన పోలీసులు, వైసీపీ నాయకులను కార్యకర్తలను కట్టడి చేయకుండా కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేయడం, తిరిగి మాపైనే కేసులు పెడుతున్నారని ఎంత వరకు సభ బు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పని చేసిన వ్యక్తి, జడ్ ప్లస్ కేటగిరిలో ఉన్న ఆయనపై రాల్లు వేసి ఆయనపైనే కేసులు పెడుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి నువ్వు సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉన్నావు, నీకు గతంలో ఇలాంటివి జరిగి ఉంటే నీవు రాజకీయాల్లో ఉండే వాడివా, ప్రజలలో తిరుగుబాటు మొదలైతే గాలికి కొట్టుకు పోతారని పేర్కొన్నారు. తప్పు డు కేసులతో ఒకవైపు, ఓటర్ల జాబితాలో పే ర్ల తొలగింపు మరోవైపు, బిఎల్ ఓలపై ఒత్తిడి వాలెంటీర్ల ద్వారా పెత్తనం చెలాయిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారని, రాజకీయాలకు అతీతంగా అందరూ ఆలోచిం చాలన్నారు. పార్టీ ఆదేశాను సారం తంబ ళ్ల పల్లి మదనపల్లిలో పర్యటించా నని అక్కడ నాయకులు, కార్యకర్తలు భయం నీడలో బతుకు తున్నారని పేర్కొన్నారు. అక్రమ కేసులు 7 బనాయిస్తూ కార్యకర్తలను హింసిస్తున్నారని మీకు ఆత్మ ఉందా అన్నారు. పార్టీలో చురుకుగా ఉన్న వారిపై కేసులు నమోదు చేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇంత నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా బరితెగించి పాలన సాగిస్తున్నందుకు సిగ్గుపడుతున్నా మన్నారు.

ప్రతిపక్ష నాయకునిపైనే కేసులు.. .ప్రధాన ప్రతిపక్ష నాయకుడు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పని చేసిన నారా చంద్రబాబునాయుడుపైనే ఏవన కేసు నమోదు చేశారు. మీరు, మీ తండ్రి పాదయాత్ర చేశారు. ఇలాంటి అక్రమ కేసులను ప్రధాన పత్రిపక్ష నేతలపై పెట్టిన కేసులు చరిత్రలో ఎప్పుడైనా ఉన్నాయా, చంద్రబాబు నాయుడు ఇంటిపై దాడి పార్టీ కార్యాలయంపై దాడి, మాట్లాడితే కేసులు, జీవిత కాలం ముఖ్యమంత్రిగా ఉంటానని అనుకుంటున్నావేమో, చరిత్రలో ముస్సోలిని, హిట్లర్ లాంటి నియంతలే కలగర్భంలో కలిసిపోయారు. నియంతలా మిగిలిపోయారు. ప్రజల పక్షాన నిలిచి తప్పులు సరిదిద్దుకోవాలని పేర్కొన్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో 660 జంటలకు కల్యాణమస్తు, షాదీతోపా

ప్రత్యక్ష ప్రసారం ద్వారా కార్యక్రమాన్ని వీక్షిస్తున్న దృశ్యం

మెగా చెక్‌ను పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తదితరులు

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 09, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా కల్యాణ మస్తు- షాదీతోఫా పథకం క్రింద ఆర్థిక సాయం మంజూరు చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. బుధవారం ఈ మేరకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 18,883 మంది జంటలకు ఈ మొత్తాలను వారి వారి ఖాతాలకు రూ.141.60 కోట్ల ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్‌తో పాటు మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి,జిల్లా వ్యవసాయ సలహా మండిల ఛైర్మణ్ ఆవుటాల రమణారెడ్డి, ఎంపిపి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ శ్రీలక్ష్మి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, సాంఘిక సంక్షేమ శాఖ డిడి శివరంగ ప్రసాద్, తదితరు లు పాల్గొని వీక్షించారు. కార్యక్రమం అనంతరం శ్రీసత్య సాయి జిల్లా వ్యాప్త ంగా 660 జంటలకు గాను మంజూరైన 4 కోట్ల,89 లక్షల, 25 వేల రూపా యల మెగా చెక్‌ను కార్యక్రమానికి హాజరైన నూతన జంటలకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించారు.

గడపగడపకు మన ప్రభుత్వంలో విశ్వేశ్వర్‌రెడ్డి

గడపగడకు వెళ్తున్న వైకాపా నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, ఆగస్టు 9 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో ఇరుపాపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచు ఉమాపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, ఇన్‌చార్జ్ విశ్వేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విశ్వేశ్వర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. సీఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కల్యాణమస్తు కార్యక్రమం కింద 18,883 మందికి 141 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా విశ్వేశ్వర్‌రెడ్డి, మండల వైకాపా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్ వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని సమస్యలు ఉన్న చోట వెంటనే పరిష్కరించాలని మండలంలోపని చేసే అధికారులకు తెలియజేశారు. అనంతరం మహిళలకు 45 సంవత్సరాలు పైబడిన వారికి 18వేలు కూడా త్వరలో మం జూరు చేస్తారని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి, మచ్చన్న, వంశీ, త్రియంబకరెడ్డి, కొండారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిపి పెద్దన్న, వాల్మీకి డైరెక్టర్ రామాంజి నేయులు, మండల కన్వీనర్ శ్రీనివాసులు, నాగిరెడ్డి, కరుణాకర్, సర్పంచులు తాళీబాయి, నక్కపల్లి రామిరెడ్డి, వైస్ ఎంపిపిలు రాజగోపాల్, వెంకటరెడ్డి, కరుణాకర్, గంగవరం ఎంపిటిసి ప్రసాద్, మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్య రహిత సమాజ నిర్మాణం మనందరి బాధ్యత

- జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సాయిబాబా జాతీయ డిగ్రీ కళాశాలలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా లు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి సహకారంతో బుధవారం విద్యార్థులకు డ్రగ్ డిమాండ్ రిడక్షన్ అన్న అంశంపై డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులకు ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్‌రాజు అధ్యక్షత వహించగా, విశిష్ట అతిథులుగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ రసూల్, శ్రీసాయిబాబా విద్యా సంస్థ ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, కె.నిర్మలమ్మ, కరస్పాండెంట్ పిఎల్ ఎన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. యువత ఎక్కువగా ఉన్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నదని, యువ తను చేడుదారి పట్టకుండా కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రవిచంద్రన్, సిఐ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్ఐఒ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఈవ్‌టీచింగ్ నియంత్రణకు చర్యలు తీసుకోండి

డికైజి అమ్మిరెడ్డి

హెరిటేజ్ వాక్‌లో పాల్గొన్న డిఐజి ఆర్.ఎన్.అమ్మిరెడ్డి

అనంతపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త ప్రతినిధి,

ఆకతాయిలపై నిఘా వేసి ఈవ్‌టీచింగ్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అనంతపురం రేంజ్ డిఐజి ఆర్.ఎన్. అమ్మిరెడ్డి ఆదేశించారు. బుధవారం నగరంలో నా భూమి- నా దేశం హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక తెలుగుతల్లి కూడలి వద్ద ముగిసింది. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ మహిళలు, అమ్మాయిలకు రక్షణగా దిశా పెట్రోలింగ్ బృందాల పని తీరు ఉండాలన్నారు. నగరంలో రద్దీ ప్రాంతాలలో నిఘా వేసి ఆకతాయిల భరతం పట్టాలన్నారు. కళాశాలలు, పాఠశాలలు వదిలే సమయంలో రద్దీ ప్రాంతాలలు, కూడళ్లల్లో అమ్మాయిలపై ఈవ్‌టీచింగ్‌లు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. దిశ యాప్, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు, అదనపు ఎస్పీలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, ఎన్.హనుమంతు,, దిశ డీఎస్పీ ఎం.అంథోనప్ప, తదితరులు పాల్గొన్నారు.

మనవారా.. వెంటనే ఇచ్చెయ్..

- సామాన్యులకు పడిగాపులే.. - ప్రభుత్వ ఆసుపత్రి రక్త నమూనా రిపోర్టులకేంద్రంలో సిబ్బంది తీరుపై సర్వత్రా విమర్శలు

రిపోర్టు కేంద్రంలో అనధికార వ్యక్తులు

చంటిబిడ్డలతో రిపోర్టుల కోసం ఎదురు చూస్తున్న తల్లులు

అనంతపురం సిటీ, ఆగస్టు 9 ప్రభాతవార్త

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తనమూ నాల రిపోర్టులు తీసుకోవాలంటే రోగుల బాధలు వర్ణనాతీతంగా మారు తున్నాయి. రిపోర్టులు అందించే కేంద్రంలోని సిబ్బంది తమ స్వార్థం కోసం తమకు అనుకూలమైన వారికి నిమిషాల వ్యవధిలోనే రిపోర్టులు అందిస్తూ సామాన్యు లకు మాత్రం చుక్కలు చూపిస్తున్నారు. జిల్లా కేంద్రం లోని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో అనునిత్యం వం దల సంఖ్యలో రోగులు వివిధ ప్రాంతాల నుంచి చికిత్సల కోసం విచ్చేస్తున్నారు. వీరిలో దాదాపు 200 నుంచి 500 మందికి రోగ నిర్ధారణ కోసమే ఆయా విభాగాల నుంచి రక్త నమూనాల చికిత్సల కోసం డాక్టర్లు పంపిస్తుంటారు. రక్త నమూనాలను ఆయా విభాగాల డాక్టర్లు సూచించిన మేరకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సంబంధిత సిబ్బంది సేకరిస్తూరి పోర్టులను మధ్యాహ్నం 3 గంటలకు తీసుకోవాలని సూచిస్తుంటారు. రిపోర్టుల కోసం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు గంట వ్యవధిలో మాత్రమే సంబంధిత కేంద్రంలో సిబ్బంది అందిస్తుంటారు. ఆ సమయంలో రిపోర్టుల కోసం వెళ్లే రోగుల బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రిపోర్టును అందించే కేంద్రంలోనికే పిలిచి మరీ నిమిషాల వ్యవధిలోనే అందజేస్తున్నారన్న ఆరపణలు వ్యక్తం అవుతు న్నారు. సామాన్య రోగులు మాత్రం తమ రిపోర్టుల కోసం కేంద్రం బయట వందల సంఖ్యలో పడిగాపులు కాస్తున్నా వారిని పట్టించుకోకుండా తమ వారికి రిపో ర్టులు అందించేందుకే మొగ్గు చూపుతున్నారని, చిన్నపిల్లలతో ఉన్నప్పటికీ వారికి కూడా నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తూ వేచి ఉంచే ధోరణి అవలంభిస్తున్నారని, రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రక్తనమూనాల రిపోర్టులు అందించే కేంద్రంలో సిబ్బంది తమ వారికే తొలుతప్రాధాన్యత ఇస్తూ సామాన్య

03ATP09_03ATP09.qxd 09-08-2023 PM 11:55 Page 1

రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై అక్రమ కేసు

హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి

ఆత్మకూరు, ఆగష్టు 9 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై రాజకీయ కక్షతోనే వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి ఖండించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబుబును రాజకీయంగా ఎదురుకొనలేక వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయడం సిగ్గుమాలిన చర్యని ఎద్దేవా చేశారు.ప్రతిపక్ష టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, వేధించమే లక్ష్యంగా వైసీపీ పాలన కొనసాగుతుందని విమర్శించారు. చంద్రబాబు రాష్ట్రంలో మచ్చలేని నాయకుడిగా,నీతినిజాయితీకీ నిలువెత్తు నిదర్శన మన్నారు.నలబై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎక్కడా అవినీతి మచ్చలే దన్నా రు. ప్రజలకు సుపరిపాలన అందించి దేశంలోనే ఎందరో ప్రముఖుల మన్న నలు పొందిన గొప్ప పరిపాలనాదక్షుడు చంద్రబాబునా యుడన్నారు .అలాంటి నాయకుడుపై అక్రమ కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందని మండి డ్డారు. పరిపాలన చేతకాక సంక్షేమాన్ని,అభివృద్ధిని,గాలికి వదిలేసి ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి భయబ్రా ంతులకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. పుంగనూరులో జరిగిన సంఘటనలో తెదేపా నాయకులపై, చంద్రబాబుపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.తెదేపా కార్యకర్తలను గాయపరిచిన వైసీపీ నాయకులపై మంత్రి రామచంద్రాండ్డిలపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌పి రిషంత్‌రెడ్డిని సర్వీస్ నుంచి డిస్మిస్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి సాధికార నియోజకవర్గ అధ్యక్షులు కందుల ఓబుళపతి, మైనార్టీ పార్లమెంట్ అధికార ప్రతినిధి తపాల బాబా, ఎన్‌బికె ఫ్యాన్స్ మండల అధ్యక్షులు పూల ఓబుళపతి, నాయీబ్రహ్మణ అధికార ప్రతినిధి మంగలి ఆనంద్. విశ్వబ్రహ్మణ సాధికార కమిటీ కన్వీనర్ సూర్యనా రాయణ, తెదేపా నాయకులు అక్కులప్ప, రామదాసు, అద్దెప్ప, మండల మహిళ సంఘం అధ్యక్షులు చెన్నమ్మ, బొమ్మయ్య, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శశాంక్‌చౌదరి

ఎంపి నిధులను వెంటనే ఖర్చు చేయండి - జిల్లా బెస్త సేవా సంఘం నేతలు

అనంతపురం, ఆగస్టు 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరం ఆదర్శ నగర్‌లో నిర్మించిన గంగ పుత్ర కమ్యునిటీ హాల్‌కు అనుబం ధంగా, పెళ్లి కూతురు పెళ్లి కొడుకు, గదుల నిర్మాణం కొరకు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య తమ నిధుల నుంచి 10 లక్షలు కేటాయించారు. ఈ నిధులు ఖర్చు చేయడం కోసం అనంతపురం మున్సిపల్ కార్పోరేషన్ ఫీజుబులిటీ సర్టిఫికెట్ వెంటనే ఇవ్వాలని కోరుతూ కమిషనర్‌కు బెస్త సేవా సంఘం నేతలు విజ్ఞాపపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత 20 సంవత్స రాలుగా గంగపుత్ర కమ్యునిటీ హాల్ పేద ప్రజలకు అతి తక్కువ ధరకు పెళ్లిళ్లు చేసుకోవడానికి వీలు కల్పించిందని, లాభ, నష్టాలు లేని పద్ధతిలో ఈ కమ్యునిటీ హాల్‌ను బెస్త సేవా సంఘం నడుపుతున్నదని, పెళ్లి కూతురు, పెళ్లికొడుకు గదులు లేని కారణంగా ఇబ్బందులు పడుతున్న సందర్భంగా ఈ సమస్యను అనంతపురం పార్లమెంట్ సభ్యులు దృష్టికి తీసుకుపోయిన వెంనటే రూ.10 లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కెవి.రమణ, కోశాధికారి నాగేంద్ర, ఉపాధ్యక్షులు బాలన్న, పాపన్న, రాము తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న జిల్లా బెస్త సేవా సంఘం నేతలు

వృద్ధాశ్రమంలో ఘనంగా సూపర్‌స్టార్ మహేష్‌బాబు జన్మదిన వేడుకలు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 9 ప్రభాతవార్త

నటుడు సూపర్‌స్టార్ మహేబ్‌బాబు జన్మదిన వేడుకలు వీరాభిమానులు నడుమ ఆదరణ సేవా సమాజ్‌ట్రస్టు ఆధ్వర్యంలో అనంతపు రం పట్టణంలోని వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌ను ఏర్పాటు చేసి కట్ చేయించి అందరికీ పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్‌బాబు అభిమానులు షక్రీపలి బాషా, షకీల్, హమ్‌దర్ద్ కమిటీ అధ్యక్షులు తబ్రేజ్, అతావుల్లా, ప్రెసిడెంట్ నాగరాజు, సెక్రెటరీ రవిరాజ్, సికిందర్, విజయ్‌కృష్ణ వెంకటేషులు, లాల్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కేక్‌కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటున్న దృశ్యం

మేరా మట్టి - మేరాదేశ్ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఎస్‌ఎస్‌బిఎన్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో మేరామట్టి-మేరాదేశ్ కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వం, యూత్ అఫైర్స్‌వారు ప్రతిష్టాత్మకంగా ఆజాదిక అమృత్ మహోత్సవం ముగింపులో భాగంగా మేరా మట్టి-మేరాదేశ్ కార్యక్రమాన్ని ఎస్‌ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొ.డి.మురళీరావు పాల్గొని విద్యార్థులచే మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర్‌రాజు, డా.సాయిరాం, డా.ఓబిౌండ్డి, డా.మధుసూధన్, వెకంటేశ్వరరావు, బాబాఫకృద్దీన్, అలీమ్ అజ్మీ, సురేంద్ర, పిడి చంద్రమోహన్, పిడి ప్రసాద్, భార్గవి, రేష్మ, శారద, ఎన్‌ఎస్ వాలెంటీర్లు సాంబ, శివ, ప్రత్యూష, నికిత, సుష్మ, భావన, మైత్రి, వందన, జ్ఞానాంబిక, మేఘమాల, కార్తిక్, అశోక్, భార్గవి, బాలు, అభి, మధు తదితర విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మేరా మట్టి మేరాదేశ్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

మాజీ ముఖ్యమంత్రిపైనే కేసులు నమోదు

- భగ్గుమన్న టీడీపీ శ్రేణులు - అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

అనంతపురం అర్బన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబు నాయుడుపై అన్నమ య్య జిల్లా తంబళ్లపల్లి నియోజకవర్గం ముదివేడు పోలీస్‌స్టే షన్‌లో కేసు నమోదుపై అనంత టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు బుధవారం నగర ంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి, ఎఫ్‌ఐఆర్ కాపీ ప్రతులను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మారుతి కుమార్, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణ స్వామి యాదవ్, తెలుగు నగర మహిళ అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, గోపాల్‌గౌడ్, రాంబాబు, మైనార్టీ నేతలు జెయం బాషా, ముక్తియార్, తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

రక్తదానం చేసి ప్రాణదాతలైన మహేష్‌బాబు అభిమానులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో మహేష్‌బాబు 48వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. నగరంలోని పాతూరులోని రెడ్ క్రాస్ సొసైటీ కార్యాలయంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించి ప్రిన్స్ మహేష్ బాబు జన్మదిన వేడుకల సందర్భంగా దాదాపు 60 మంది అభిమానులు రక్తదానం చేశారు. మహేష్‌బాబు సినిమాలో హీరోనే కాక నిజజీవితంలో కూడా హీరో అని ఎంతో మంది చిన్నపిల్లల హార్ట్ సర్జరీలు చేయించి వారి హృదయాల్లో దేవుడయ్యారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని అనంతకు చెందిన మహేష్‌బాబు అభిమానులు సైతం సామాజిక సేవలో భాగస్వాములు కావాలన్న ఉద్దేశ్యంతో రక్తదాన కార్య క్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన అభిమానులకు, రెడ్‌క్రాస్ సొసైటీ ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులకు, డిస్కవర్ అనంతపూర్ టీమ్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అవిసెహజారి ఉదయ్‌రెడ్డి, సతీ, దీపు, అమర్ నాథ్‌రెడ్డి, సునీల్, జిలాన్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

కుమారుని వివాహానికి ముఖ్యమంత్రికి ఆహ్వానపత్రిక

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రె డ్డిని ఆంధ్రప్రదేశ్ వైఎస్‌ఆర్ టిఎఫ్ వ్యవస్థా పకులు రాష్ట్ర అధికార ప్రతినిధి కుమా రుని వివాహంకి ఆహ్వానించారు. బుధవారం తాడేపల్లిలోని ముఖ్య మంత్రి కార్యాలయంలో ముఖ్య మంత్రిని వైఎస్ ఆర్‌టి ఎఫ్ నేత కె.ఓబు లపతి మర్యాద పూర్వకంగా కలిసి తన కుమా రుడు కె.ఓం సాయి మోహన్ వివాహం ఆహ్వాన పత్రికను అందజేసి పెళ్లికి రావాలని ఆహ్వానించారు.

సిఎంకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఓబులపతి

పుంగనూరు ఘటనకు అసలు బాధ్యులు వైకాపా నేతలే

- తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

పుంగనూరు, అంగళ్లు వద్ద జరిగిన ఘర్షణకు అసలు బాధ్యులు వైకాపా నేతలే అని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు పేర్కొన్నార. బుధవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ జెడ్‌ప్లస్ కేటగిరి సెక్యురిటీ వున్న వ్యక్తిపై 307 కేసు నమోదు చేస్తారా.. రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం అమల్లో ఉందా అని ఆయన ప్రశ్నించారు. వెంటనే కేంద్రప్రభుత్వం, రాష్ట్ర గవర్నర్ జోక్యం చేసుకుని వెంటనే పెట్టిన కేసును ఉపసంహరించేలా చూడాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రప్రభుత్వం ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తోందని వాటిని ఎండగడుతూ తమ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు చేపట్టన ప్రాజెక్టుల సందర్శన యుద్ధబేరిని అడ్డుకునేందుకే ఇటువంటి సంఘటనలకు పాల్పడ్డారని ఆయన విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీ నేతలపై కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

దండు శ్రీనివాసులు

టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యవర్గ సమావేశం

- రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో బుధవారం టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు రాష్ట్ర అధికారప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అశోక్‌బాబు, రాష్ట్ర అధ్యక్షులు గొట్టు ముక్కల రఘురామరాజు తదితరులు హాజరై రాష్ట్రంలో నేడు కార్మికులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలు ఏ విధంగా చేయాలని కార్యచరణ సిద్ధం చేసినట్లు ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, విద్యుత్ కార్మికులు, ఆర్టిసి అసంఘటిత కార్మికుల పక్షాన తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధజంచే దిశగా బడుగు బలహీన వర్గాల కార్మికులను టీడీపీవైపు ఉండేలా జిల్లా, మండల కమిటీలు పని చేసి పార్టీని మరింత బలోపేతం చేయనున్నట్లు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచెపు వెంకటేషులు, ఉపాధ్యక్షులు గుర్రంనాగభూషణం, రాష్ట్ర అధికార ప్రతినిధి బ్యాళ్ల నాగేంద్ర, నియోజకవర్గ అధ్యక్షులు పూల బాషా, గుత్తి జీలాన్ బాషా, గుంతకల్లు వాల్మీకి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్యాళ్ల నాగేంద్ర

నేడు డీ వార్మింగ్ డే

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఈ నెల 10న డీ వార్మింగ్ డే సందర్భంగా అల్‌బెండజోల్ మాత్రలు అందరు విద్యార్థులకు తప్పనిసరిగా పంపిణీ చేయాలని డిఈఓ ఎం.సాయిరామ్ బుధవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. ఆల్‌బెండజోల్ మాత్రలు ఆరోగ్యశాఖ వారిచే ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. మాత్రలు సంబంధిత ఎంపిడిఓ లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయం నుంచి ఈ నెల 8న ముందుగా పొందాలన్నారు. మండల విద్యాశాఖా ధికారులు తమ పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు సరిపడా అల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ బాధ్యత వహించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు ఆరోగ్య శాఖ అధికారులు, సలహాల మేరకు తగిన ముందు జాగ్రత్త తీసుకోవాలని విద్యార్థిని, విద్యార్థు లకు తరగతి గదిలో మాత్రమే ఆల్‌బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన అరగంట తర్వాతనే ఆల్ బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. కనీసం 100-200 మిల్లీ లీటర్ల నీరు తాగాలని సూచించారు. ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే స్థానిక ఆరోగ్యశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు.

నేడు పేరెంట్స్ మీటింగ్ నిర్వహించండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 9 ప్రభాతవార్త

ఈనెల 10వ తేదిన అన్నీ పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేవం కచ్చితంగా నిర్వహించాలని డీఈఓ ఎం.సాయిరామ్ బుధవారం ప్రకటనలో ఆదేశించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 4వ తేది వరకు జరిగిన ఫార్మేటివ్ అసెస్‌మెంట్-1లో విద్యార్థులు సాధజంచిన మార్కులను తల్లిదండ్రుల సమావేశంలో ప్రదర్శించాలన్నారు. విద్యార్థులకు వచ్చిన మార్కుల గురించి తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. విద్యార్థుళ స్థాయినిమరింత పెంచడానికి చేయవలసిన కృత్యాలను చర్చించాలన్నారు. మార్కులతో పాటు మధ్యాహ్న భోజనము, విద్యార్థుల హాజరు పెంపు, ట్యాబ్స్ ఎక్కువగా వినియోగించడం, జగనన్న విద్యాకానుక, అమ్మఒడి వినియోగము, వర్క్‌బుక్, నోట్స్ పూర్తి చేయడం, పాఠశాలలో పరిశుభ్రత, నాడునేడు మొదలగు అంశాల గురించి కూడా చర్చించాలన్నారు. ఈ సమావేశాలను ఎంఈఓలు, సెక్టోరియల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు.

సెంట్రల్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో మెక్కలు నాటేకార్యక్రమం

బుక్కరాయసముద్రం ఆగష్టు 9 ప్రభాతవార్త

ఎన్‌ఎస్‌ఎస్ సెల్ సెంట్రల్ యూనివర్శిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జంతలూరు లోని శాశ్వత క్యాంపస్ ప్రాంగణంలో మేర మిట్టి మేరాదేశ్ కార్యక్రమంలో బుదవారం అమృత వాటికను రూపొందించడానికి మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించారు.ఈ స్దర్భంగ ఉపకులపతి ప్రొ,,ఎస్ ఎ. కోరి ప్రసంగిస్తూ విద్యార్థులు తమలో తాము దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశ భవిష్యత్‌కు దోహదపడాలని కోరారు.కార్గియల్ యుద్ధంలో అసువులు బాసిన వీర జవాన్ల సేవలను స్మరించుకుంటు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.డీన్ ఇన్ చార్జ్ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొ,, రామ్‌రెడ్డి,ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎంఎస్‌ఎన్‌ఎల్ కార్యక్రమంలో శ్రీనివాస్,ప్రొగ్రామ్ ఆఫీసర్లు ఎంఎస్‌ఓ ప్రణతి,డా,ఎ,రవీంద్రబాబు,అద్యాపకులు,వాలంటీర్లు,బోదన నేతలు సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

పివికెకెలో ప్రాంగణ నియమకాలు

అనంతపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త ప్రతినిధి,

అనంతపురం పివికెకె కళాశాలలో సన్వి ఇంగ్ ప్రయివేటు సంస్థ వారి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రాంగణ నియమకాల్లో 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ ప్రాంగణ నియామకాలను ఇంజినీరింగ్ సివిల్, మెకానికల్, ఇసిఇ, ఇఇఇ విద్యార్థుల కోసం నిర్వహించామని తెలిపారు. ఆటోక్యాడ్, మైక్రో స్టేషన్, వైర్‌లెస్ టెలి కమ్యూనికేషన్, నిర్మాణ రంగానికి సంబంధించిన పరిజ్ఞానాన్ని నిష్ణాతులచే అందించడం వల్ల పివికెకె విద్యార్థుల ఎంపిక సునాయాసంగా జరుగుతోందని అన్నారు. ప్రాంగణ నియామక అధికారి డాక్టరు భాను మాట్లాడుతూ ఇంటర్వ్యూ ప్రన్రకియలో భాగంగా నిర్వహించిన ఇంటర్వ్యూలో పివికెకె ఇంజినీరింగ్‌కు చెందిన 15 మంది విద్యార్థులను ఎంపిక చేశారని తెలిపారు. వీరికి వార్షికాదాయం 3 లక్షల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టరు పల్లె కిషోర్, యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, సంస్థ ప్రతిని ధులు ప్రసాద్, తారక్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ఛైర్మన్ పల్లె కిషోర్, ప్రిన్సిపాల్ రమేష్ బాబు, సిబ్బంది

రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ మృతి

అనంతపురం, ఆగస్టు 9, ప్రభాతవార్త ప్రతినిధి,

అనంతపురం నగర శివారులోని ఇస్కాన్ టెంపుల్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్ మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన ఆయన భార్య పరిస్థితి విషమంగా ఉంది. ట్రాఫిక్ సిఐ వెంకటేశ్‌నాయక్ తెలిపిన వివరాల మేరకు... 2003 బ్యాచ్‌కు చెందిన యు.కిరణ్ ఐదేల్లు గ్రేహౌండ్స్‌లో పని చేశారు. అనంతరం ఏఆర్‌లోకి మారారు. ఆయన భార్య అనిత తరిమెల జిల్లా పరిషత్తు స్కూల్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తోంది. వీరి స్వగ్రామం ఆత్మకూరు మండలం. నగరంలోని ఎస్బీఐ కాలనీలో నివాసం ఉంటున్నారు. బుధవారం ఉదయం సోములదొడ్డి వద్ద భార్యను బస్సు ఎక్కించడానికి వెళ్తుండగా ఇస్కాన్ టెంపుల్ వద్ద అతి వేగంగా వచ్చిన గుర్తు తెలియని ఢీకొంది. దీంతో దంపతులిద్దరికీ తీవ్ర గాయాలయ్యారు. స్థానికులు 108 వాహనంలో జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం బెంగుళూరుకు తరలిస్తుండగా ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్ మార్గమధ్యలో చనిపోయాడు. అనిత పరిస్థితి కూడా విషమంగా ఉంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ట్రాఫిక్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

మంటగలిసిన మానవత్వం... ఏఆర్ కానిస్టేబుల్ దంప తులిద్దరూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రోడ్డుపై పడున్నా ఏ ఒక్కరూ స్పందించలేదు. ప్రమాదంలో కిరణ్ కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. తీవ్ర రక్త స్రావం అయ్యింది. అంత బాధలో కూడా కిరణ్ తన భార్యను వదలకుండా పట్టుకుని కాపాడేందుకు చేసిన ప్రయత్నం పలువురిని కంటతడి పెట్టించింది. అక్కడ ఉన్న ప్రజలు 108 వాహనానికి ఫోన్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని అంబులెన్స్‌లో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు.

తీవ్రంగా గాయపడిన ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్, తన భార్యను పట్టుకుని కాపాడేందుకు యత్నిస్తున్న దృశ్యం

కిరణ్ ఫైల్ ఫోటో

మహానీయుల త్యాగాలను స్మరించుకుందాం

- ఎంపిపి యోగేశ్వరి

శింగనమల,

ర్యాలీ చేస్తున్న దృశ్యం

మొక్కను నాటుతున్న ఎంపిపి యోగేశ్వరి

ఆగస్టు 9 ప్రభాతవార్త

దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహానీయులను స్మరించుకుందామని ఎంపిపి యోగేశ్వరి పేర్కొన్నారు. ఆజా దికా అమృత్ మహోత్సవంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాభూమి-నాదేశం అన్న నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఏపిఓ శ్రీదేవి, ఎంపిటిసి-2 కురుబ ఉమ, ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ, గ్రామ ఉసర్పంచు లక్ష్మినారాయణరెడ్డి, పంచాయితీ కార్యదర్శి రామాంజినేయులు, విఆర్‌ఓ ఎరితాతయ్య, సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు పంపిణీ

-మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ గీత

శింగనమల, ఆగస్టు 9 ప్రభాతవార్త

ప్రపంచ గిరిజన ఆదివాసి దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిధిలోని నాగలగుడ్డం తాండా గ్రామంలో సింగనమల మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ గీత ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజాసమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు నాయక్, ప్రధానోపాధ్యాయులు సత్యవతి, ఉపాధ్యాయులు రామ్‌దాసు, హేమలత, ఎం.రామకృష్ణనాయక్, సుధీర్‌నాయక్, ఎంసిడి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం

అనంతపురం రూరల్ ఆగష్టు 9 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలంలోని రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి,ఆదినారాయణ నాయక్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆదివాసుల దినోత్సవంను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతిని కాపాడుకోవడంలో పాటు విద్య,వైద్యం అవసరం అన్నారు.వైఎస్‌ఆర్ ప్రభుత్వంలో నాడు-నేడు కింద ఆదివాసుల విద్య,వైద్యంపై వారి ఆర్థికాభివృద్ధిపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు.వైసీపీ ప్రభుత్వ అలోచనలు,ఆశయాలు ఆదివాసుల కోసమని,అదివాసులకు ప్రత్యేక జిల్లాలను ఏర్పాటు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వాని కొనియాడారు.ప్రతి సంక్షేమ ఫలాలును గిరిజనలకు అందిస్తున్నామని,పోడు భూముల హక్కులను కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డుమెం బర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ సుగాలి పద్మావతి, ఆదినారాయణ నాయక్

హరికథ పూర్ణిమకి డాక్టరేట్

ఎస్కేయూ, ఆగస్టు 9,ప్రభాతవార్త:

ఎస్కేయూలోని జీవర సాయన శాస్త్ర విభాగంలో పరిశో ధన చేసిన హరికథ పూర్ణిమకి డాక్టరేట్ ప్రధానం చేశారు.ఈమె ప్రొఫెసర్ కె.లక్ష్మిదేవి ఆధ్వర్యం లో గుండెపోటును నియంత్రించగల మార్గాలు,ఎలా నియంత్రించగలదు అన్న అంశంపై పరిశోధన చేశారు.ఈ అంశంపై అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించారు.నేటి మానవ జీవనశైలితో గుండె పోటు యేక్క పరిణామం పెరగటం, గుండెపోటును నియంత్రించగల మారాగలు ఉత్తరేణికి గల ఆయుర్వేద ఔషధ గుణాలు గుండెపోటును ఎలా నియంత్రించగలదు అన్న అంశాన్ని ఎలుకలలో గుండేపోటును కృత్రమంగా ప్రేరేపించడం ద్వారా తెలియజేశారు.ఈ పరిశోధన అంశాన్ని వివిధ జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో సమర్పించారు.ఈ సందర్భంగా హరికథ పూర్ణిమ తన అధ్యాపకురాలైన ప్రొఫెస

'స్కంద' షూటింగ్ కంప్లీట్

మాస్ మేకర్ బోయపాటి శ్రీను అఖండ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ఉస్తాద్ రామ్ పోతినేనితోమాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్కంద' కోసంచేతులు కలిపారు.. తన హీరోలను మునుపెన్నడూ చూడని మాస్ గెటప్‌ల్లో చూపించటంలోపేరున్నబోయపాటి రామ్‌ను పూర్తిగా డిఫరెంట్‌లుక్‌లో చూపిస్తున్నారు.. కాగా మాసివ్ సెట్‌లో లీడ్‌పెయిర్ డ్యాన్సర్లపై చివరి పాటను చిత్రీకరించారు.దీంతో ఈచిత్రం షూటింగ్ పూర్తయింది..ఫొటోలో రామ్, శ్రీలీల దర్శకుడు బోయపాటి ,నిర్మాత శ్రీనివాస చిట్టూరి కలిసిఫ్యాన్సీ దుస్తుల్లో కన్పించారు..పోస్ట్‌ప్రొడక్షన్స్ పనులు కూడ శరవేగంగా

జరుగుతున్నాయి.. పాన్‌ఇండియా ప్రాజెక్టు కావటంతో దేశవ్యాప్తంగా ఇతర భాషల్లో కూడ దీన్ని జోరుగా ప్రచారం చేయాలనుకుంటున్నారు.. టీజర్,టైటిల్ గ్లింప్స్‌కు మంచి స్పందన తెచ్చుకున్నాయి..థమన్ స్వర పరిచిన ఈ పాటలో రామ్., శ్రీలీల ఎనర్జిటిక్ ఎలిగెంట్ డ్యాన్స్ మూమెంట్స్‌తో అందరిని ఆశ్చర్యపరిచారు. ఈసినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి..శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై భారీస్థాయిలో ఈచిత్రాన్ని శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. జీస్టూడియోస్‌సౌత్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. తెలుగు, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

సోల్ ఆఫ్ సత్య: యోధుల గురించి సందేశం

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ తన స్నేహితులతో కలిసి ఓ స్పెషల్ వీడియోను రూపొందించారు.. దేశంకోసం పోరాటం చేసే అజ్ఞాత యోధులకు సంబంధించిన వీడియో అది..తాజాగా ఈ స్పెషల్ వీడియో నుంచి సత్య అనే పేరుతో ఓ టీజర్‌ను విడుదల చేశారు.. ఈస్పెషల్ వీడియోలో సాయి

ధరమ్‌తేజ్‌తో కలిసి స్వాతి నటించింది.. ఈ గ్లింప్స్‌ను మేకర్స్ సోల్ ఆఫ్ సత్య అని పేర్కొన్నారు.. వీడియో కూడ టైటిల్‌కు తగ్గట్టు ఉంది.. గ్లింప్స్‌ను గమనిస్తే సాయిధరమ్‌తేజ్, కలర్స్ స్వాతి పెళ్లిచేసుకోవటం ప్రేమతో కౌగిలించుకోవటం వంటి సన్నివేశాలు కన్పించాయి. ఈ మ్యూజికల్ పార్ట్‌లోని పాటను టాలెంటెడ్ సింగర్ శృతి రంజని కంపోజ్ చేశారు.. సత్య అనే స్పెషల్ వీడియోతో ఆమెమ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించారు.. ఇందులోసాయిధరమ్‌తేజ్ సైనికుడిగా కన్పిస్తారు.. ఓ సైనికుడు భార్య దేశం కోసం చేసే త్యాగాలను చూపిస్తున్నారు.. ఇదే సత్యలోని ప్రధానమైన ఎమోషన్ అది చూసినపుడు భావోద్వేగంతో మన ఛాతి ఉప్పొంగేలా ఉంటుంది.. సాయి ధరమ్‌తేజ్, కలర్స్ స్వాతి తమదైన అద్భుతమైన నటనతో మ్యూజికల్ పార్ట్‌లో భావోద్వేగాలను ప్రకటించారు.. మరోసారి వారెంతో మంచి నటీనటులో ఈ పాటతో రుజువైందనే చెప్పాలి. దేశం కోసం పోరాటం చేసిన ఎందరో యోధులకు సంబంధించిన సందేశాన్ని తెలియజేయటానికి మేకర్స్ చేసిన ప్రయత్నం ఆకట్టుకుంటోంది.. సాయిధరమ్‌తేజ్‌తోపాటు ఆయన స్నేహితులు హర్షిత్‌రెడ్డి, నవీన్ విజయ్‌కృష్ణ ఈ మ్యూజికల్ షార్ట్‌లో భాగస్వాములుగా వ్యవహరించారు.. దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్‌పై బలగం వంటి బ్లాక్‌బస్టర్ అందించిన నిర్మాతలు హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డి రూపొందిస్తున్నారు.. నవీన్ విజయ్ కృష్ణ డైరెక్టు చేస్తున్నారు.

బర్త్‌డే స్పెషల్‌గా 'గుంటూరు కారం' పోస్టర్లు

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ సూపర్ మాస్ ఎంటర్‌టైనర్ గుంటూరు కారం... కోసం ముచ్చటగా మూడోసారిచేతులు కలిపారు.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత ఎన్.రాధాకృష్ణ(చినబాబు) ఈ సూపర్‌కాంబినేషన్‌లో రూపొందుతున్నఈచిత్రాన్ని భారీస్థాయిలోనిర్మిస్తున్నారు.. ఆగస్టు 9న సూపర్‌స్టార్ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా స్టైలిష్ మాస్ అవతార్‌లో కన్పిస్తున్న మహేష్‌బాబు మాస్ పోస్టర్లను యూనిట్ విడుదల చేసింది.. పోస్టర్‌లో లుంగీ కట్టుకుని,కళ్లద్దాలు పెట్టుకుని, బీడీ కాలుస్తున్న మహేష్‌బాబు లుక్ అలాగే మరోఫొటోలో జీన్స్, బ్లాక్ టీ షర్ట్‌పై రెడ్ కలర్ షర్ట్ ఎర్రని తలపాగాతోప్రత్యర్థులతో తలపడుతున్నట్టుగా మహేష్ కన్పించిన తీరు ఆకట్టుకుంది. ఇప్పటికే కృష్ణగారి జయంతి సందర్భంగా మాస్ స్ట్రైక్ పేరుతో విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రం షూటింగ్ ఆగస్టు ద్వితీయార్ధంలో పున: ప్రారంభంకానుంది.. ఈచిత్రాన్ని సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నారు. యువసంచలనం శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. మీనాక్షిచౌదరి మరో కథానాయికగా కన్పించనుంది.. టైటిల్‌కు తగ్గట్టుగా గుంటూరు కారం చాలా ఘాటుగా ఉంటుందని మేకర్స్ పేర్కొన్నారు.

యూత్‌కు బాగా నచ్చుతుంది...

శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం ఉస్తాద్..కావ్యా కల్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది..వారాహి చలన చిత్రం , క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఫణిదీప్ దర్శకత్వంలో రజనీ కొర్రపాటి, రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు ఈసినిమాను నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 12న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా హీరోయిన్ కావ్యా కల్యాణ్‌రామ్ మీడియాతోమాట్లాడారు.. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం ఈనెల 12న విడుదల అవుతోంది.. భారీ సినిమాలతోపాటు మా సినిమా రాబోతోంది..అయితే మా సినిమా కంటెంట్‌పై చాలా నమ్మకంగా ఉన్నాం.. చాలా ఇష్టపడి చేసినసినిమా ఇది..మాకు నచ్చిన సినిమా జనాలకు కూడ నచ్చితే బాగుంటుందనుకుంటున్న టెన్షన్‌కూడ ఉంది. సూర్య అనే పాత్రలో శ్రీసింహా కన్పించబోతునానరు.. హీరో తన బైక్‌ను ఉస్తాద్ అని పిలుచుకుంటాడు..తను టీనేజర్ నుంచి యువకుడిగా ఎదగటం, పైలట్‌గా జాబ్‌సంపాదించటం అనేది సినిమాలో ప్రధానాంశం..ఇందులో సూర్య ప్రేయసి మేఘనపాత్రలోనటించాను. సూర్యకి చటుక్కున కోపం వచ్చేస్తుంటుంది. అలాంటి వ్యక్తిని మెచ్యూర్డ్‌గా ఆలోచించేలామార్చే అమ్మాయి మేఘనగా ఉస్తాద్ చిత్రంలోకన్పిస్తాను. గౌతమ్ మీనన్‌గారు చాలా కీలకపాత్రలో నటించారు.. ఈచిత్రం యూత్ కు బాగా కనెక్ట్ అవుతుంది. ప్రమోషన్స్‌కోసం కాలేజీలకు వెళ్లాం..వాళ్ల నుంచి చాలా మంచి స్పందన వస్తోంది..తెలుగు హీరోయిన్స్‌కు అవకాశాలు రావటం లేదని ఎందుకనుకుంటున్నారో తెలి యటం లేదు. నా విషయానికొస్తే నేను తెలుగు అమ్మాయి కావటం నాకు ప్లస్సే అయ్యింది..

మెగాస్టార్ చిరంజీవి తాజా చిత్రం భోళాశంకర్.. మెహర్ రమేష్ తెరకెక్కిస్తున్నారు.. ఈచిత్రంలో తమన్నా, కీర్తిసురేష్, సుశాంత్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు.. రామబ్రహ్మం సుంకర ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. పాటలు, ట్రైలర్‌కు ఇప్పటికే మంచి స్పందన వచ్చింది. ఆగస్టు 11న ఈచిత్రం విడుదలకానుంది.. ఈనేపథ్యంలో నిర్మాత అనిల్ సుంకరతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

చిరంజీవితో సినిమా చేయటం అనేది ఎవరికైనా ఒక కల.. ఆ కల ఇంత త్వరగా నెరవేరుతుందని ఊహించారా? భోళాశంకర్ ప్రాజెక్టు ఎలా మొదలైంది?

ఊహించలేదు.. కానీ ఇపుడది నెరవేరుతోంది.. నేను వచ్చేటప్పటికే చిరంజీవిగారు రాజకీయాల్లో ఉన్నారు.అలాంటపుడు సినిమా అనే ఆలోచన రాదు.. సరిలేరు నీకెవ్వరు సినిమా వేడుక కోసం చిరంజీవిగారిని ఆహ్వానించటానికి వెళ్లాం.. ఆయన్నితొలిసారి కలిసింది అపుడే.. సరదాగా

భోళాశంకర్ అందరికీ కనెక్ట్ అవుతుంది:

మాట్లాడుతూ, మిమ్మల్ని ఎప్పటి నుంచో కలవాలని అనుకున్నానండీ ఫైనల్‌గా కలిశాను అని అన్నారు.. అపుడు ఆయన ఒక మాట అన్నారు. కలవటం ఏంటంటి సినిమా చేస్తున్నాం.. అన్నారు. నా దగ్గర వేదాళం కన్నడ రైట్స్ ఉన్నాయి. రమేష్‌గారు సరిలేరు నీకెవ్వరు గుంటూరు డిస్ట్రిబ్యూట్ చేశారు.. ఆ సమయంలోరోజూ కలిసి చిరంజీవిగారికి వేదాళం అయితే ఎలా ఉంటుందని మాట్లాడుకునేవాళ్లం.. అలా ఈసినిమా జర్నీమొదలైంది.

చాలా మంది స్టార్స్‌తో సినిమాలు చేశారు కదా.. చిరంజీవితో చేయటం ఎలా అన్పించింది?

చిరంజీవిగారి అనుభవం మా అందరికీ కలిసొస్తుంది.. ఆయన చాలా చురుగ్గా ఉంటారు. మనతో మాట్లాడుతూనే, సడన్‌గా షాట్‌రెడీ అయ్యిందని వాళ్లు రాకముందే తెలుసుకుని వెళ్లిపోతారు.. అటువైపు ఎపడు చూశారా? అని ఆశ్చర్యపోవటం మనవంతవుతుంది.. ఆయన సమయపాలన అద్భుతం.

వేదాళం రీమేక్ ఎఎం రత్నంగారు చేద్దామని అనుకున్నారు కదా?

ఎఎం రత్నంగారు నాకు బాగా క్లోజ్...వేరే వాళ్లకి అయితే ఇచ్చేవాళ్లు కాదేమో.. సినిమా ఇండస్ట్రీలోకి రాకముందు నుంచి ఆయన అంటే నాకు చాలా ఇష్టం.. ఎన్నో గొప్పగొప్ప సినిమాలు తీశారు.. ఆయన్నికలవటమే ఒక మంచి అనుభవం...మా మధ్య మంచి అనుబంధం ఉంది. వేదాళం మొదట హిందీలో చేయాలని అనుకున్నాను.. అయితే ఇపుడు ఆయనే చేస్తున్నారు.. కన్నడలో ఒస్టార్‌హీరోతో చేద్దామని సన్నాహాలుచేస్తుండగా, ఈలోగా చిరంజీవిగారు డేట్స్ ఇవ్వటంతో కన్నడను పోస్ట్‌పోన్ చేసి భోళాశంకర్ చేశాం.

దర్శకుడు మెహర్ రమేష్‌కు చాలా విరామం వచ్చింది కదా.. దాని ప్రభావం ఈచిత్రంపై ఉంటుందా?

అలా ఏం ఉండదండి... పాత, కొత్త ఎఫెక్ట్‌లు ఉండవు.. ప్రజంట్ సినిమా ఎలా వచ్చిందనేది ముఖ్యం... నాకూ సామజవరగమన కి ముందు సినిమా ఇవ్వగానే ఒక ఎఫెక్ట్ ఉండేది.. ప్రతిసినిమా డిఫరెంట్. దేనికదే ప్రత్యేకం.

మీ సినిమాలకు అనుకున్న బడ్జెట్ కంటే దాదాపు నలభై శాతం ఎక్కువ అవుతుంది.. కారణం ఏంటి?

నా ఒక్కరిదే కాదండీ... అన్ని సినిమాల బడ్జెట్‌లు ఎక్కువవుతాయి.. పదేళ్ల ముందుకి ఇప్పటికీ అన్నీ పెరిగాయి... పదేళ్ల నాటి కారు పేమెంట్స్, బత్తాలకి ఇప్పటికీ చాలా తేడాలు వచ్చాయి. నాకు సినిమాపైపూర్తి అవగాహన ఉంటుంది. ఎక్కడ ఏం జరుగుతుందో తెలుస్తుంది...

'ఖుషి' అమేజింగ్ లవ్‌స్టోరీ: విజయ్ దేవరకొండ

విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఖుషి. ఈచిత్రం ట్రైలర్‌ను తాజాగా హైదరాబాద్‌లో విడుదలచేశారు.. యూనిట్ సభ్యులు పాల్గొన్నారు..ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంది..ఈచిత్రాన్ని శివ నిర్వాణ తెరకెక్కించారు.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్‌యెర్నేని, వై.రవి శంకర్ నిర్మిస్తున్నారు. పాన్‌ఇండియా రేంజ్‌లో సెప్టెంబర్ 1న ఈచిత్రం రిలీజ్‌కు రెడీ అవుతోంది..



ట్రైలర్ విడుదల కార్యక్రమంలో విజయ్ దేవరకొండ మాట్లాడారు.. ఇదొక మంచి అమేజింగ్ ఫిల్మ్ అన్నారు. క్యూట్‌లవ్‌స్టోరీ అన్నారు. దేశవ్యాప్తంగా ప్రేక్షకులు మా కథకు కనెక్ట్ అవుతారని అన్నారు.. మన సంప్రదాయాలు, కుటుంబ బంధాలు,వివాహ వ్యవస్థ వంటి అంశాలతో ముడిపడిన చిత్రమన్నారు.ఇలాంటి చిత్రంలో భాగస్వామి కావటం ఆనందంగా ఉందన్నారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ, దర్శకుడు శివ, హీరో విజయ్ మా సంస్థలో ఈసినిమా చేసే అవకాశం కల్పించారని అన్నారు. ఆగస్టు 15న ప్రీరిలీజ్ వేడుక జరగుతుందన్నారు.సెప్టెంబర్ 1న చిత్రాన్ని విడుదలచేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మైత్రీ సిఇఒ చెర్రీ, డిపిఒ జి.మురళి,సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్ వాహబ్, దర్శకుడు శివ నిర్వాణ తదితరులు మాట్లాడారు.

దయా సీజన్2 చాలా పెద్ద స్పాన్‌తో తెరకెక్కిస్తా: పవన్ సాదినేని

రీసెంట్‌గా టాక్ ఆఫ్‌ది టౌన్‌గా మారిన వెబ్‌సిరీస్ దయా.. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈవెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అవుతోంది.జేడీ చక్రవర్తి, ఈషా రెబ్బా, నంబీషన్ రమ్య, కమల్‌కామరాజ్ తదితరులు కీ రోల్స్ చేసిన ఈ వెబ్‌సిరీస్‌ను ఎస్వీఎఫ్ ప్రొడక్షన్‌లో శ్రీకాంత్ మొహతా, మహేంద్ర సోని నిర్మించారు.. బిగినింగ్‌టు ఎండింగ్ దయా వెబ్‌సిరీస్‌ను ఇంట్రెస్టింగ్‌గా రూపొందించారు.. దర్శకుడు పవన్ సాదినేని దయా సూపర్‌హిట్ అయిన నేపథ్యంలో తన సంతోషాన్ని పంచుకున్నారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. వెబ్‌సిరీస్‌కు వస్తున్న స్పందన సంతోషాన్నిస్తోందనానరు.. సినిమా ఫస్ట్‌షో చూసినట్టు స్ట్రీమింగ్ మొదలైనప్పటి నుంచి మా వెబ్‌సిరీస్ చూస్తున్నారని అన్నారు. ప్రతిచోటా మంచి స్పందన వస్తోందన్నారు.. జేడీ చక్రవర్తిగా రిని దయా అని పిలుస్తున్నారని తెలిపారు. జేడీ చక్రవర్తిని దయా క్యారెక్టర్ కోసం సెలక్ట్ చేయటం హాట్‌స్టార్ నిర్ణయం అన్నారు. దయా సిరీస్‌లో మీరు చూసిందంతా ఒక గ్లింప్స్ మాత్రమే అన్నారు. దయా, అలివేలు క్యారెక్టర్లు మెయిన్‌గా చూశారని, అసలైన కథ, ట్విస్టులు సెకండ్ సీజన్‌లో ఉంటాయన్నారు.. ఈ సిరీస్‌ను ప్రారంభించి నపుడు చాలా తక్కువ రిసోర్సులతోచేశామని, ఇది క్లిక్ అయితే ఇన్వెస్ట్‌మెంట్స్ పెరుగుతాయని అన్నారు.. సెకండ్ సీజన్‌ను గ్రాండ్‌గా చేయొచ్చనిఆశించామని అన్నారు.. మేం ఎక్స్‌పెక్ట్ చేసినట్టే ఫస్ట్‌భాగం మంచి హిట్ అయ్యిందని, ఇక సెకండ్ సీజన్‌ను మరింత పెద్ద స్పాన్‌తో ఇంకా ఇంట్రెస్టింగ్‌గా చేయబోతున్నామని తెలిపారు.దయా సజీన్1కు డబుల్ స్కేల్‌లోసీజన్ 2 ఉంటుందన్నారు. స్క్రిప్టు మొత్తం సిద్ధమైందని, అన్ని కుదిరాక వెంటనే సెట్స్‌మీదకు తీసుకెళ్తామని తెలిపారు..గీతాఆర్ట్స్‌లో నేనొక సినిమాకు అగ్రిమెంట్ చేసుకున్నానని, పెద్ద క్యాస్టింగ్‌తో ఆ సినిమా ఉంటుందన్నారు.. అది నాడ్రీమ్‌ప్రాజెక్టు అనుకోవచ్చని అన్నారు..

ఆది పినిశెట్టి, హన్సిక 'పార్ట్‌నర్' రిలీజ్ డేట్

ఆది పినిశెట్టి, హన్సిక ప్రధాన పాత్రల్లో మనోజ్ ధమోధరన్ దర్శకత్వంలోరూపొందిన ఫాంటసీ కామెడీ అండ్ కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్'పార్ట్‌నర్'.. ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎంఎస్ మురళీధర్‌రెడ్డి నిర్మాతగా బిజి గోవింద్‌రాజు సమర్పణలో తెలుగు, తమిళంలో ఏకకాలంలో ఆగసు 25న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు.. ఈమేరకు మేకర్స్ ప్రకటించారు.. ఇప్పటికీ ఈచిత్రం నుంచి విడుదలైన పాటకు మంచి స్పందన వచ్చింది.. ఆగస్టు15న ట్రైలర్‌ను విడుదల చేస్తున్నారు.. హిలేరియస్ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన పార్ట్‌నర్ అవుట్ అండ్ అవుట్ కామెడీతో ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకునేలా ఉంటుం దన్నారు.. మేం నవ్వించటానికి రెడీ, మీరు నవ్వటానికి రెడీయేనా? అని అన్నారు.. యోగిబాబు ప్రధానపాత్ర పోషిస్తు న్నారు.. పల్లక్ లల్వానీ, పాండి రాజన్,రోబోశంకర్ ఇతర ముఖ్య పాత్రల్లో కన్పించనున్నారు.

'పెద్దకాపు-1' చివరి పాట పొల్లాచ్చిలో చిత్రీకరణ

సెన్సిబుల్ డైరెక్టర్ శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో విరాట్‌కర్ణ హీరోగా సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ ఆఖండను అందించిన ద్వారకా క్రియేషన్స్ మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్న న్యూఏజ్ పొలిటికల్ డ్రామా 'పెద్దకాపు-1'.. ఈచిత్రంనుంచి ఇప్పటివకే విడుదలైన టీజర్, ఫస్ట్‌సింగిల్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈచిత్రంలోని చివరి పాట చిత్రీకరణ బుధవారం నుంచి పొల్లాచ్చిలో జరుగుతోంది.. లీడ్‌పెయిర్‌పై గ్రాండ్‌గా చిత్రీకరిస్తున్న ఈపాటకు రాజు సుందరం కొరియోగ్రఫీ అందిస్తున్నారు.. ఈ

పాట చిత్రంలో ప్రత్యేకంగా నిలవనుంది.. ఈ పాటతోసినిమా షూటింగ్ పూర్తవుతుందని తెలిపారు. అణచివేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా అన్నారు..టీజర్‌లో శ్రీకాంత్ అడ్డాల కథ,కథనాన్ని మనుపెన్నడూ చేయని విధంగా చాలా కొత్తగా ప్రజెంట్ చేశారని అన్నారు. టీజర్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటోందన్నారు.. మిక్కీజే.మేయర్ స్కోర్ చేసిన ఫస్ట్ సింగిల్ చనువుగా చూసిన.. పాట సోషల్‌మీడియాలో మెలోడీ ఆఫ్‌ది సీజర్‌గా చార్ట్‌బస్టర్ హిట్ అయ్యిందన్నారు.. హీరో విరాట్ కర్ణ ప్రమోషనల్ కంటెంట్‌తోఆకట్టుకుంటున్నారు.. తొలిసినిమా అయినప్పటికీ ఎంతోఅనుభవం ఉన్న నటుడిలా ఇంటెన్స్ రోల్‌లో చాలా సహజంగా కన్పించి ఆకట్టుకున్నారు.